www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
30 జూన్ 2025

విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003

# ఎమర్జెన్సీ చీకటి రోజే!



- 'మన్ కీ బాత్ లో ప్రధాని నరేంద్ర మోదీ
- తలొగ్గని రాజ్యాంగ పరిరక్షకులకు వందనం
- అందుకే 'సంవిధాన్ హత్యా దివస్' నిర్వహణ
- ప్రపంచ దేశాల్లోనూ యోగా నిర్వహణ గర్వకారణం
- యాత్రలు ఐక్యతను ప్రతిబింబిస్తాయి
- సామాజిక భద్రతలో టాప్

**న్యూ ఢిల్లీ :** దేశంలో అత్యవసర పరిస్థితి అత్యంత చీకటి రోజని ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన రోజని ప్రధాని నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. పదవి కోసం దేశ న్యాయ వ్యవస్థను తమ చెప్పు చేతల్లో ఉంచుకోవాలనేదే వారి ఉద్దేశంగా ఉండదన్నారు. జర్నలిస్టులను, నాయకులను, ఎమర్జెన్సీని వ్యతిరేకించిన ప్రతి ఒక్కరినీ అరెస్టు చేసి వారిపై ఆకృత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ప్రజలు ధైర్యంగా ఈ పరిస్థితులను ఎదుర్కొని ఆనాటి ఇందిర ప్రభుత్వానికి తలొగ్గలేదని చివరికి ప్రజాస్వామ్యమే గెలిచిందన్నారు. ప్రజాస్వామ్య శక్తి ముందు అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాల్సి వచ్చిందని చెప్పారు. ఎమర్జెన్సీ తొలగింపునకు కృషి చేసిన

మిగతా 2 లో



## ఆ నాలుగు పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**కలంజ్యోతి, నిజామాబాద్ :** ఏపీలోని కలిపిన నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని కేంద్ర మంత్రి అమిత్ షా ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఆదివారం నిజామాబాద్ లో పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన షాను కలిసి విలీనం గ్రామాల సమస్యలను వివరించి లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని వినవించారు. భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, నాలుగు గ్రామ పంచాయతీలు విభజనలో భాగంగా ఏపీలో

మిగతా 2 లో



## జూరాలకు భారీ వరద

### 12 ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

ఎగువ కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షా లు కురుస్తుండడంతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరిగింది. దాంతో గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతున్నది. అప్రమత్తమైన అధికారులు శనివారం రాత్రి ప్రాజెక్టులోని 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

2 లో

## ఆ నాలుగు పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి

మొదటిపేజీ తరువాయి

కలిపారని, వీటితో అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు సమస్యలు వస్తున్నాయన్నారు. భద్రాచలం పట్టణం తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందన్నారు. భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో , రెండు రాష్ట్రాల చెక్‌పోస్టులతో గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాని పేర్కొన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడంతో శాంతి భద్రతల సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

## జూరాలకు భారీ వరద

**కలంజ్యోతి, జోగులాంబ గద్వాల :** ఎగువ కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరిగింది. దాంతో గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతున్నది. అప్రమత్తమైన అధికారులు శనివారం రాత్రి ప్రాజెక్టులోని 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,44,076 క్యూసెక్కుల నీటిని ఔట్‌ఫ్లోగా విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.518 మీటర్లు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.200 మీటర్ల వద్ద కొనసాగుతున్నది. దీనివల్ల దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి ప్రవాహం గణనీయంగా పెరిగింది. ఇటీవల డ్యామ్‌కు సంబంధించిన 9వ గేట్ రోప్ తెగిపోయిన ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది. మరో రెండు గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండడంతో ఆయకట్టు రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే అధికారులు స్పందిస్తూ.. ఎలాంటి ప్రమాదం లేదని, అవసరమైన ముంపు ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోప్‌ల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో మొత్తం 67 రేడియల్ గేట్లు ఉన్నాయి. ఇందులో ఎనిమిది గేట్ల రోప్‌లు తుప్పుపట్టినట్లు గుర్తించగా, ఇప్పటికే నాలుగు రోప్‌లు మార్చారు. మిగతా నాలుగు రోప్‌లు మార్చేలోపే వాటిలో ఒకటి తెగిపోయింది.

# ఎమర్జెన్సీ చీకటి రోజే!

మొదటిపేజీ తరువాయి



వారంతా రాజ్యాంగ పరిరక్షకులేనని వారికి వందనం సమర్పించారు. మొరార్జీ దేశాయ్ , బాబూ జగ్జీవన్ రామ్ ఎమర్జెన్సీ గురించి వెనుక ఉన్న ఉద్దేశం గురించి వివరంగా చెప్పారన్నారు. ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు గడిచినందునే 'సంవిధాన్ హత్యా దివస్' నిర్వహిస్తున్నామని ప్రధాని వివరించారు.

**మెరుగైన ఆరోగ్యానికి వ్యాయామం యోగా..**

ఆదివారం ప్రధాని మోదీ మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్ లో ప్రసంగించారు. ట్రకోమా నుంచి విముక్తి, అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఆపరేషన్ సిందూర్ తదితర అంశాలపై ప్రసంగించారు. ట్రకోమా నుంచి భారత్ విముక్తి పొందినట్లు డబ్ల్యూహెచ్ ఓ ప్రకటించడం ఆరోగ్య కార్యకర్తలు (వైద్యులు) విజయంగా ప్రకటించారు. కంటి వ్యాధి ట్రకోమాను నిర్మూలించాలని నిర్ణయించుకొని విజయం సాధించామన్నారు. జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో దేశ, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది పాల్గొన్నారని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం ప్రారంభమైన యోగా ప్రస్తుతం ప్రపంచ మానవాళి మెరుగైన ఆరోగ్యానికి కీలకమైన వ్యాయమంగా నిలుస్తుందన్నారు. అదే సమయంలో మానసిక ఆందోళనలను తగ్గిస్తుందన్నారు. ప్రపంచంలో నేడు చాలామంది యోగాను తమ జీవితంలో దైనందిన అలవాటుగా మార్చుకోవడం అభినందనీయమని చెప్పారు. సాయుధ దళాలు, గిరిజనులు, దివ్యాంగులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, కార్యాలయాలు, వంతెనలు ఇలా ఎవరెస్ట్ శిఖరంపై కూడా యోగా ప్రదర్శించడం భారత్ కు గర్వకారణమన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్, అమెరికా, ఫ్రాన్స్ ఇలా అన్ని దేశాలలో యోగా ధ్యాన కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ అంశమన్నారు.

**కైలాస మానసరోవర్ యాత్ర ప్రారంభం సంతోషకరం..**

ఐదేళ్ల తరువాత కైలాస మానసరోవర్ యాత్ర తిరిగి ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ఇది భక్తులకు ఒక ముఖ్యమైన క్షణమన్నారు. జూలై 3 నుంచి అమర్ నాథ్ కూడా ప్రారంభం కానుందని చెప్పారు. ఈ యాత్రల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. తీర్థయాత్రలు 'ఏక్ భారత్ .. శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని చెప్పారు.

**64 శాతానికి సామాజిక భద్రత..**

సామాజిక భద్రతలో కూడా భారత్ రెండో స్థానానికి ఎగబాకిందన్నారు. 2014లో 19 శాతంగా ఉన్న సామాజిక భద్రత ప్రస్తుతం 2024 చివరి నాటికి 64 శాతానికి ఎగబాకిందన్నారు. 95 కోట్ల మంది భారతీయులు కేంద్ర ప్రభుత్వం అందించే ఏదో ఒక సామాజిక భద్రతను పొందుతున్నారని చెప్పారు. 2015 వరకు ప్రభుత్వ పథకాల ప్రజల వద్దకు చేరిక సంఖ్య 25 కోట్లుగా ఉండేదని వివరించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో) నివేదిక విడుదల చేసిందని ప్రధాని మోదీ చెప్పారు. మేఘాలయ ప్రకృతి సహజ సిద్ధమైన కాటన్ ఉత్పత్తి, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడవి అభివృద్ధిని కొనియాడారు. అంతరిక్ష మిషన్ శుభాన్షు శుక్లా చేసిన కృషిని ప్రశంసించారు.

# కేంద్ర నిధులపై చర్చకు సిద్ధమా?

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్
- రాష్ట్ర అభివృద్ధికి మోదీ సర్కార్ విశేష కృషి
- అవగాహన రాహిత్యంతో మాట్లాడొద్దు
- మంగళవారం రాష్ట్ర అధ్యక్ష పదవిపై క్లారిటీ
- రేపు రాష్టానికి ఎన్నికల పరిశీలన బృందం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఆదివారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోదీని చూసి తెలుసుకోమంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరి నువ్వు సిద్ధమా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాల కోసం ఇలా మాట్లాడితే.. ఎలా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీరు, మీ క్యాబినెట్ సహచరులు ఇలా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిపై మంగళవారం క్లారిటీ వస్తుందని చెప్పారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని కోరుకుంటున్నానని.. ఎన్నిక నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైందని.. ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించనున్న సునీల్ బన్సల్, శోభా కరంద్లాజే రేపు రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. వారి సమక్షంలోనే నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. నిజామాబాద్‌లో ఆదివారం పసుపు బోర్డు ప్రారంభిస్తున్నామని గుర్తు చేశారు. తాము తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తామని.. అంతేకానీ సీఎం రేవంత్ రెడ్డి కోసం.. కాంగ్రెస్ పార్టీ కోసం తాము పని చేయబోమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు.

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ -2పై సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. గత వారమే కేంద్రానికి మెట్రో ఫేజ్ -2కు సంబంధించిన డీపీఆర్ ఇచ్చారని, ఎల్ అండ్ టీతో ఎంవోయూ ఉందని.. చాలా విషయాలు ఇందులో చర్చించాల్సి ఉందన్నారు. అప్పుడే కేంద్రం ఆమోదించ లేదంటూ సీఎం అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రో విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు.



కలంజ్యోతి 3
సోమవారం 30.06.2025 General News



### శ్రీశ్రీ అతిరం బావాసి 596 వ జయంతి వేడుకలు

**కలం జ్యోతి, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ లోనీ నడిగడ్డ తండాలో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ అతిరం బావాసి 596వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మరియు బంజారా గాంధీ మాజీ ఎంపీ రవీందర్ నాయక్, హైదర్ నగర్ కార్పొరేటర్ నర్నె శ్రీనివాస్, బంజారా నాయకులు జగన్ నాయక్, ఎస్ పి. నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బంజారా బిడ్డలు సేవలాల్ మహారాజ్ సైనికులనీ, సేవలాల్ మహారాజ్ మీకు చూపించిన మార్గంలో నడవాలని సూచించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు, రవీందర్ నాయక్ మాట్లాడుతూ బంజారా బిడ్డలు భారత దేశం స్వతంత్రం ఉద్యమం నాటి నుండి తెలంగాణ ఉద్యమం వరకు ఎక్కడ ఎనక తగ్గకుండా ముందుండి పోరాడిన ఘనత బంజారా బిడ్డలది అని సేవాలాల్ మహారాజ్ సైనికులం మనం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, గోపి నాయక్, రెడ్యానాయక్, రాఘవేంద్ర, కృష్ణ నాయక్, లక్ష్మణ్ నాయక్, లకపతి నాయక్, పీర్య నాయక్, హరి నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం
## ఇల్లంతకుంట మహిళా కమిటీ ఎన్నిక

- మహిళా మండల అధ్యక్షురాలిగా తీగల పుష్పలత
- మహిళా ప్రధాన కార్యదర్శి గా ముత్యం భాగ్యలక్ష్మి



**కలం జ్యోతి, ఇల్లంతకుంట:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండల మహిళా మహిళా అధ్యక్షురాలుగా ఆనంతరం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తీగల పుష్పలత మరియు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ముత్యం భాగ్యలక్ష్మి కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో బీసీ లకు రాజ్యాంగభద్ధమైన హక్కుల కోసం బీసీ మహిళలే కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గుంటి మహేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షురాలు బాధ పోచవ్వ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాల.. జాతర..



**కలం జ్యోతి ఇల్లంతకుంట:** మండలములోని రేపాక గ్రామములో బోనాల జాతర కార్యక్రమం ఆదివారం రోండ్ల రెడ్డి కులస్తులు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామదేవత అయిన పోచమ్మ తల్లి కి డప్పు చప్పులతో మహిళలు , యువకుల నృత్యాల కేరింతల మధ్య బోనాన్ని మహిళలు ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండ తిరుగుతూ మహిళలు అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో తులతూగాలని పిల్లా పాపలు చల్లగా ఉండాలని వర్షాలు సకాలంలో కురిసి రైతులను ఆదుకోవాలి అని పలువురు భక్తులు గ్రామదేవతలను కోరుకున్నారు.ఈకార్యక్రమంలో రోండ్ల రెడ్డి సంఘం అధ్యక్షుడు రొండ్ల రామలింగ రెడ్డి. రోండ్ల కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.వాడే లక్ష్మారెడ్డి. భూపతి రెడ్డి. కిష్టారెడ్డి.ముత్యంరెడ్డి.ఎల్లారెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. మధుసూదన్ రెడ్డి. రాజిరెడ్డి.తో పాటు పాల్గొన్నారు



### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
## కాంగ్రెస్ నాయకులు

**కలం జ్యోతి చెన్నారావుపేట:** బాధిత కుటుంబాన్ని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు ఈ రోజు పరామర్శించారు..చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు చీకటి రాజు తల్లి గారు చీకటి లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చీకటి రాజు నివాసానికి చేరుకొని మరణించిన లక్ష్మి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు..అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ కిసాన్ సెల మండల అధ్యక్షుడు కద్దురి సంపత్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ మాజీ సర్పంచ్ మాధారపు భాస్కర్ మంద సోములు మాదరపు చంద్రయ్య బూడిద వెంకన్న సప్పిడి సాగర్ గణేష్ తాడేం ప్రభాకర్ ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

## విహారంలో.. విషాద




**కలం జ్యోతి, నాగర్ కర్నూల్ జిల్లా:** నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల పర్యాటక ప్రాంతంలో విషాదం చోటుచేసుకుంది. ముగ్గురు స్నేహితులు కలిసి సోమశిలకు ఎంజాయ్ చేయడానికి వచ్చి, అందులో ఒకరు దుర్మరణం పాలయ్యారు. కృష్ణా నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయిన భరత్ అనే యువకుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది. వెంట ఉన్న స్నేహితులు తక్షణమే తమ కారులో భరత్ను కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.భరత్ మృతదేహాన్ని కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రాణ ప్రియమైన కుమారుడు మృతి చెందడంతో భరత్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పెద్దపులి వేషాలు వేసేవారికి హెచ్చరిక

### ఎస్ఐ నరేష్ కుమార్



**కలం జ్యోతి , మల్యాల :** మండలంలోని పలు గ్రామాలలో మొహరం వేడుకలు ఘనంగా ప్రారంభించారు . మండల కేంద్రంలో పేర్లను ప్రతిష్టించగా, పెద్ద పులులు వేషాలు వేసే వారు తప్పకుండా తమ వివరాలను ముందే పోలీస్ స్టేషన్లో అందజేయాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు . అలాగే పోలీసులు ఇచ్చే సూచనలు కచ్చితంగా పాటించాలని ఎస్ఐ పేర్కొన్నారు. ముందే సమాచారం అందజేయడం వల్ల తగిన భద్రత కల్పిస్తామని అన్నారు. ఏదైనా సంఘటనలు తలెత్తినప్పుడు చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మల్లికార్జున నగర్ అభివృద్ధి కృషి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి

**కలంజ్యోతి కుత్బుల్లాపూర్ :** దుందిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి పరిధిలోని మల్లికార్జున నగర్ లో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకరగా ఆదివారం మల్లికార్జున్ నగర్ కాలనీ వేలి కాలనీ వాసులతో పరిశీలించి సదురు అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా డ్రైనేజీ సీసీ రోడ్స్ మంజూరు చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, సిద్దనోల్ల సంజీవ రెడ్డి, శివ కుమార్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల గుట్కా అంబర్ ప్యాకెట్ల లభ్యం



**కలం జ్యోతి, నర్సంపేట:** మహబూబాద్ నుండి నర్సంపేట కి ఒక ఓమ్ని వాన్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కా మరియు అంబర్ లు తిష్కొస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి , ఎస్ఐ రవి కుమార్ మరియు సిబ్బంది మహబూబాద్ రోడ్డు సర్వపురం బంక్ వద్ద అట్టి ఓమ్ని వాన్ నీ పట్టుకోవడం జరిగింది.అట్టి వాహనంలో దాదాపు రెండు లక్షల విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుట్కా మరియు అంబర్ ప్యాకెట్లు పట్టుబడినవి. అట్టి వ్యక్తి పేరు ముత్తినేని. వీరన్న s/o రాములు r/o కమలాపురం, నర్సంపేట అని చెప్పినాడు. అట్టి వాహనంను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

## నిన్ను చంపేస్తాం.. ప్రాణాలు కాపాడుకో

### ఎంపీ రఘునందన్ రావు కు మరోసారి బెదిరింపు కాల్



**కలంజ్యోతి, హైదరాబాద్ :** మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపకపోతే చంపేస్తామని అందులో మావోయిస్టులు పేర్కొన్నారు. తమ మనుషులంతా హైదరాబాద్‌లో ఉన్నారని.. దమ్ముంటే ప్రాణాలు కాపాడుకోవాలని సవాల్ విసిరారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో రఘునందన్ కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. అక్కడ చికిత్స పొందుతుండగా ఈ ఫోన్ కాల్ వచ్చింది. జూన్ 23న మొదటి బెదిరింపు ఫోన్ కాల్ రావడంతో తెలంగాణ డీజీపీతో పాటు సంగారెడ్డి, మెదక్ ఎస్పీకి రఘునందన్ ఫిర్యాదు చేశారు. ఈ బెదిరింపు కాల్స్ పై క్షుణ్ణంగా దర్యాప్తు చేసిన పోలీసు శాఖ, ఆయనకు అదనపు భద్రత అవసమని నిర్ణయించింది. ఈ మేరకు రఘునందన్ రావుకు అదనపు భద్రత కల్పించాలని మెదక్ జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసింది.





## సోలార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### క్రిసోల్ సోలార్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కలం జ్యోతి కుత్బుల్లాపూర్ :** కొంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వనరులైన సౌర విద్యుత్ ను అందరూ వినియోగించుకోవడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



**కలం జ్యోతి , మల్యాల :** మండలం కేంద్రానికి చెందిన గసిగంటి అజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మన అభిమాన నాయకులు చొప్పదండి మేడిపల్లి సత్యము మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,10,000 రూపాయల ఆర్థిక సాయం చేశారు.కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. నూక పల్లి గ్రామానికి చెందిన బీణవేణి పెద్దన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.అలాగే నూకపల్లిలో కనకట్ల హిమబిందు ,

**రంగినేని జడల నరసయ్య,**
**నులుగొండ భూమన్న,**

ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులనుఎమ్మెల్యే సత్యం పరామర్శించారు.ఈ సందర్భంగ వారితో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు
ముత్యం శంకర్ గౌడ్,దారం ఆదిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, మిట్రీ శీను,ముదాం మల్లేశం,నల్లపు మల్లేశం, చిర్రా ప్రవీణ్, రాజా నర్సింగరావు,గోగురు మహిపాల్ రెడ్డి, కటుకూరి ప్రశాంత్, కొరేపు వెంకటేష్,చిలుమల్ల రాజలింగం, బండి రవి, రమణ , ప్రభాకర్, కమలాకర్, మ్యాక మనోజ్, ప్రసాద్,నివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## మాన్ కీ బాత్ ని వీక్షిస్తున్న... బీజేపీ శ్రేణులు



**కలం జ్యోతి , మల్యాల :** మండల కేంద్రంలో ఆదివారం జిల్లా పార్టీ ఆదేశానుసారం భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,బూతుఅధ్యక్షులు, కార్యకర్తలు భారత ప్రదాని నరేంద్ర మోడీ మాన్ కి బాత్ ని వీక్షిస్తున్నారు.ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ... మండలోని ప్రతి శక్తి కేంద్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం లో పాల్గొని మాటలని ప్రజలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య వంతులని చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ముత్యాల మధు, నీలం రవి, రుత్త కిషన్,మహేష్,గాజుల లత తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ ప్రమాద బీమా రూ.5 లక్షల చెక్కు అందజేత

- మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**కలంజ్యోతి, నాగారం** : మండల కేంద్రానికి చెందిన శీలం శ్రీను అనే డ్రైవర్ గత కొన్ని నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలి గోడ మీద పడటంతో మృతి చెందడంజరిగింది. ఈరోజు వారి కుటుంబ సభ్యులకు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ 2015 వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద భీమా నుండి మంజూరు అయిన ₹5,00,000/ (ఐదు లక్షల) చెక్కును మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ శీలం శ్రీను భార్య శీలం పద్మ కు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆనాడు తెలంగాణ అసంఘాటీత కార్మిక సంక్షేమం కోసం, డ్రైవర్ల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డ్రైవర్లకు ప్రమాద భీమా ఏర్పాటు చేశారని అన్నారు రోడ్డు ప్రమాదాల వల్ల గాని వాటర్లో మునిగిగాని, కరెంటు షాకు తో గాని అకస్మికంగా మరణిస్తే ప్రతి డ్రైవర్, జర్నలిస్ట్, హోంగార్డ్ సోదరులకు ఈ భీమా వర్తించేలా కృషి చేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక వేసులు బాటు కల్పించారు ఈ ఎంతో మంది డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోతున్నారు, తద్వారా వారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయి.వారు బతికి ఉన్న కాలంలో కూడా జీవిత భీమా కట్టుకోలేని పరిస్థితి వారిది.అలాంటి వారికి మన కెసిఆర్ గారు డ్రైవర్ల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 2015లో వారికి 5 లక్షల ప్రమాద భీమా అమలుజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి , నోముల భగత్ హుజూర్నగర్ ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, బోనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్ రావు, నేవూరి ధర్మేందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఎస్కే.రజాక్, బీఆర్ఎస్కేవీ నియోజకవర్గం అధ్యకులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య సంకేపల్లి రఘువర్ధన్ రెడ్డి కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి గుండగాని సోమేశ్ తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్కేవీ తుంగతుర్తి నాయకులు గడ్డం సోమేశ్, జలందర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రథయాత్రలో అపశ్రుతి

- తొక్కిసలాటలో ముగ్గురు మృతి, 50 మందికి గాయాలు
- క్షమాపణలు చెప్పిన సీఎం మాంఝీ

**భువనేశ్వర్** : ఒడిశా పూరీలోని జగన్నాథ రథయాత్ర తరువాత తొక్కిసలాట జరిగింది. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో గుండిచా ఆలయం ముందు జగన్నాథుని నంది ఘోష రథం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందగా, 50 మందికి పైగా భక్తులు గాయాలయ్యాయి. ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జగన్నాథ ఆలయం నుంచి 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న గుండిచా ఆలయం ముందు నంది ఘోష రథాన్ని చూసేందుకు భారీ ఎత్తున భక్తులు గూడిగూడారు. ఈ సందర్భంగా తొక్కిసలాట జరిగింది. మృతదేహాలను, గాయపడిన వారిని పూరీ మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ ఘటనలపై సీఎం మోహన్ చరణ్ మాంఝీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన ప్రభుత్వం తరపున క్షమాపణలు కోరారు.




# నాంపల్లి నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లు..

**ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే**

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు వెల్లడించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. ఈ ప్రత్యేక రైళ్లు జులై 2 నుంచి 25వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపింది. హైదరాబాద్కన్యాకుమారి (07230) రైలు జులై 2 నుంచి 23 వరకు నాలుగు ట్రిప్పులు నడుస్తుందని.. ప్రతి బుధవారం సాయంత్రం 5.20 గంటలకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ రైలు నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి.. శుక్రవారం వేకువ జామున 2.30 గంటలకు కన్యాకుమారి స్టేషన్కు చేరుకుంటుందని చెప్పింది. ఇక కన్యాకుమారిహైదరాబాద్ (07229) రైలు జులై 4 నుంచి 25 వరకు రాకపోకలు సాగిస్తుందని పేర్కొంది. ప్రతిరోజు శుక్రవారం ఉదయం 5.30 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు సాయంత్రం 2.30 గంటలకు నాంపల్లి రైల్వేస్టేషన్కు చేరుకుంటుందని చెప్పింది. ఈ రైలు రెండు మార్గాల్లో సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూర్, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పడి, తిరువణ్ణామలై, విల్లుపురం, చిదంబరం, మయిలదుతురై, కుంభకోణం, తంజావూర్, తిరుచిరాపల్లి, దిండిగుల్, కొడైకెనాల్, మధురై, విరుదునగర్, సాతూర్, కోవిల్పట్టి, తిరునల్వేలి, నాగర్ కోయిల్ స్టేషన్లలో రైలు ఆగుతుందని తెలిపింది. రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ క్లాస్ బోగీలు అందుబాటులో ఉన్నాయని.. ప్రయాణికులు రైలును ఉపయోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.



# బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు

**పోలీసు విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలు**

**కలంజ్యోతి, హైదరాబాద్ :** మహా న్యూస్ ఛానల్ పై దాడి కేసు నిందితులను అరెస్టు చేయడానికి వెళ్లిన పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనచారి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. ఈ దాడిని సుమోటోగా తీసుకున్న బంజారా హిల్స్ పోలీసులు ఆదివారం వీరిపై కేసు నమోదు చేశారు. దాడిపై మహా న్యూస్ ఛానల్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, సహా ఇతర నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు పెద్ద ఎత్తున్న బీఆర్ఎస్ భవన్ వద్దకు చేరుకోవడంతో నేతలు వారిని అడ్డుకున్నారు. ప్రతిపక్ష పార్టీ కార్యాలయంలోకి సెర్చ్ వారెంట్ లేకుండా.. ఎలా వస్తారని నిలదీశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నేతలకు వాగ్వాదం ఏర్పడింది. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.



# పోలీసుల అదుపులో పూర్ణచందర్

**యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో లొంగిపోయిన నిందితుడు**

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసు కొలిక్కి వచ్చింది. ఆమె స్వేచ్ఛ ఆత్మహత్యకు బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణ చందర్ ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. తన లాయర్ తో వచ్చిన ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. నమ్మించి మోసం చేయడం.. ఆత్మహత్యకు ప్రేరేపించినందుకు.. 69 బీఎన్ఎస్, 108 బీఎన్ఎస్ సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. స్వేచ్ఛ కూతురు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అతడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గతంలో తనతో కూడా పూర్ణచందర్ అసభ్యంగా ప్రవర్తించినట్లు స్వేచ్ఛ కూతురు ఈ నెల 28న మీడియాతో పాటు పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చింది. దీంతో అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

# శ్రియా లెహంగా హొయలు



సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి.  ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. శ్రియా శరణ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె దక్షిణాది సినీ ఇండస్ట్రీలోనే కాదు, బాలీవుడ్‌లోను తన ప్రత్యేకతను చాటుకుంది. ‘శివాజీ’లో రజనీకాంత్‌కు జోడిగా, ‘గౌతమిపుత్ర శాతకర్ణి’లో బాలకృష్ణ సరసన, అలాగే హిందీలో ‘దృశ్యం’ సిరీస్‌లో అజయ్ దేవగన్‌కి భార్యగా ఆకట్టుకున్నారు. ఇటీవలి కాలంలోనూ ఆమె ‘RRR’ వంటి పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోనూ కనిపిస్తూ, స్టార్డమ్‌ను కొనసాగిస్తూ వస్తోంది. తన కెరీర్‌కి తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నా కూడా, శ్రియా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండి... ప్రతి లుక్‌తోనూ ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆమె గ్లామర్‌ను చూస్తే వయస్సు కేవలం ఒక నెంబర్ అనిపిస్తుంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె కామ్‌బినేషన్ ఫియర్‌లెస్ ఫ్యాషన్‌ను స్పష్టంగా చూపించింది. ప్రస్తుతం శ్రియా కొన్ని తమిళ, హిందీ సినిమాల్లో నటిస్తోంది. మరోవైపు యాడ్స్, ఫ్యాషన్ ఫోటోషూట్‌లతోనూ బిజీగా ఉంది.